# మూడు రాత్రులు

వారం రోజులుగా అదే బస్‌స్టాప్‌లో అదే సమయంలో మన్మధరావు ఆమెను గమనిస్తూనే వున్నాడు. ఆమెను లైన్‌లో పెట్టాలని కోరికగా వున్నప్పటికి ఆమె లైన్‌లోకొచ్చే మనిషిలా అనిపించలేదు. అయినా మానవ ప్రయత్నంగా ఓ చిరునవ్వు విసిరి చూద్దామనుకుని దగ్గరగా వెళ్ళి చిన్నగా నవ్వాడు.

"ప్రతిరోజు మిమ్మల్ని గమనిస్తున్నాను. మీ పర్సనాలిటి నాకు నచ్చింది." ఆమె నవ్వి చిన్నగా అంది. బస్టాప్‌లో జనం అంతగా లేరు. ఉన్నవాళ్ళు వచ్చే బస్ కోసం ఎదురుచూసే మూడ్‌లో ఉన్నారు. ఆమె కంఠం వీణ మీటినట్లుగా ఉంది.

"నన్ను ప్రతిరోజు గమనిస్తున్నారా? ఎందుకు?" సిగ్గుతో వంకర్లు తిరిగిపోయాడు మన్మధరావు. గుండ్రని మొహం, కోటేరు లాంటి ముక్కు, చక్కని కళ్ళు, నున్నని చెక్కిళ్ళు, పిచ్చెక్కించే అధరాలు, ఎత్తైన (ఎడిట్), లోతైన నాభి, పసిమిఛాయతో ముట్టు కుంటే మాసి పోతుందా అనేటంతటి అందగత్తె. ఎత్తు, ఎత్తుకు తగ్గలావు, ఆమె చీర కట్టిన తీరు అద్భుతం. ఆమెను చూసిన వారెవరైనా క్లియో పాత్రలా వుంది అనుకోక మానరు. పెళ్ళి చేసుకుంటే ఇలాంటి దాన్ని చేసుకుని స్వర్గ సుఖాలు అనుభవించాలి అని అనిపించక పోదు.

మన్మధరావుదీ మంచి పర్సనాలిటి. చాలా అంద గాడు. ఆడది కోరుకునే లక్షణాలన్నీ అత నిలో వున్నాయి. మన్మధరావు మంచి రసికుడే. పూర్వాశ్రమంలో చాల గ్రంథాలు నడిపిన గ్రంథసాంగుడేనని కొందరికి మాత్రమే తెలుసు. ఆమె కోరి మరీ పలుకరించేటప్పటికి మన్మధ రావు మనసు మొగ్గలేసింది. ఆ ఆనందం తట్టు కోలేక పోతున్నాడు. చాలాకాలంగా ఆడ పొందులేక తప్పించిపోతున్న మన్మధరావుకు ఆమె పిలుపు తొలకరి జల్లులా అనిపించింది.

ఊహలలో నుండి మన్మధరావు బయటపడే టప్పటికి ఆఫీసులో వుండ వలసిన వాడు దగ్గరలోని పార్కులో గుబురు పొదలచాటున ఆమె ప్రక్కన కూర్చుని ఉన్నాడు. ఉదయం పూట పార్కులో జనాలు అంతగా లేరు. మట్టా చూశారు. పార్కులో వున్నట్లు తెలియటానికి ఓ క్షణం పట్టింది. ఆమె నేలమీద గడ్డిని పీకుతూ కూర్చుంది. ఆమె వేయి కదలి కకు పైట స్థాన

ఈ వారం శృంగార కథ

భ్రంశం చెందగా సూర్యుడు చూపు పడని చోట మన్మధరావు కళ్ళు పడ్డాయి. ఆమె ఓరగా చూసి "చిలిపి" అంటూ ముద్దుగా మందలించి పైట సరిచేసుకోగా మన్మధరావు నిట్టూర్పు విడిచాడు. ఆమె మౌనంగా కూర్చుంది. మన్మధరావుకు ఏం మాట్లాడాలో తెలియడం లేదు. మెల్లగా లేచి దూరంగా వున్న పార్లర్‌లో కెళ్ళి రెండు ఐస్‌క్రీమ్‌లు తెచ్చి ఒకటి ఆమెకు అందించారు. ఆమె తన పెదవుల్ని విడి వడి విడివడకుండా ఐస్‌క్రీమ్ తింటుంటే, ఆ ఎర్రని పెదాల్ని చూసి మన్మధరావు మనసు మెత్తగా మూలిగింది. ఆ కదిలే పెదవుల్ని చూస్తుంటే అతనిలో చిలిపి కోరికలు రేగి, వయసు వేడి పొంగి

— మహర్షి

వీణ మీటుతున్నట్లుగా ఉంది. ఒళ్ళంతా ఏదో తెలియని బాధ ప్రారంభం అయింది. తింటున్న ఐస్‌క్రీమ్ చేదుగా అని పించింది. అతని ప్రవర్తన గ్రహించిన ఆమె కిలకిలా నవ్వింది. మళ్ళీ మళ్ళీ నవ్వింది. ఆ నవ్వులో మన్మధరావు కొట్టుకు పోతున్నాడు. తన అదృష్టానికి తనే మురిసి పోయాడు. ఆమెను దగ్గ రకు లాక్కుని కసి తీరా నలిపివేయాల నిపించింది.

"మీ అందం నన్ను నిలవనీయడం లేదు. మీరు నాకు నచ్చారు. అందుకే మిమ్మల్ని నేను..." ఆమె సిగ్గుతో తలవంచుకుని చెప్ప లేకపోయింది. మన్మధరావు ఆనందానికి పట్టుపగ్గాలు లేవు. మగాడికి కావలసిన లక్షణాలన్నీ వున్న ఆడది వలచి పెళ్ళికి రడీ అయితే లేదనే మగాడు వుంటాడా? అతని కళ్ళు ఆనందంగా మెరి సాయి. గుండె సంతోషంగా కొట్టుకొంది. మనసు నిండిపోయిన కోరిక ఇక తట్టుకోలేక అడిగే శాడు. "నన్ను పెళ్ళిచేసుకుంటారా?"

"క్షమించాలి. నాకు పెళ్ళయిపోయింది.." ఆమె సమాధానానికి ఖిన్నుడైపోయాడు అంత వరకు పొందిన ఆనందం ఒక్కసారే గాలిలో కెగిరిపోయింది. కాంక్షతో చూసిన చూపులునీరు కారిపోయాయి.

పెళ్ళయిన ఆడది ఇలా పార్కుకు ఎందుకు తీసుకు వస్తుంది. పరాయి మగాడితో ఒంటరిగా ఎందుకు తిరుగుతుంది? ఓ ఛాన్స్ ఇస్తుందేమో! ఓ చిలిపి కోరిక మన్మధరావు మనసులో తళు క్కున మెరిసింది అంతలోనే. ఎలాగైనా లైన్ లోకి తెచ్చుకుని ఓ జాక్‌పాట్ కొట్టాలని మన్మధరావు ఓ పథకం తయారు చేసు కుంటున్నాడు.

"మీకు పిల్లలెంతమంది?" ఆమె అడి గింది.

"అబ్బే! నాకింకా పెళ్ళికాలేదండి. బ్రహ్మ చారిని" సిగ్గుపడిపోయాడు మన్మధరావు.

"అయితే మీరు మంచి పదును మీదున్నా రన్నమాట." ఆమె మాటకు మన్మధరావు నరాలు జివ్వునలాగాయి. ఒళ్ళంతా తీయని బాధ మొదలైంది. బాధ భరించడం కష్టమనిపిస్తోంది. మెదడు పనిచేయడం మానేసింది. శరీరంలో కంపనం మొదలైంది.

"మీతో నాకు చాలా పనివుంది. అందుకే మిమ్మల్ని ఇక్కడకు తీసుకొచ్చాను."

"ఏమిటండి?" ఆమె మాటలు పూర్తి చేయకుండానే అడిగేశాడు. అతని మనసు ఎప్పుడు ఎప్పుడా అని తొందరపెడుతున్నది.

"వయసులో వున్న ఆడదాని అవసరం



పరాయి మగాడితో ఏం వుంటుందో మీకు తెలిసే వుంటుంది. వలచి వచ్చిన దాన్ని కదాని మలకన వేయమంటే విషయం చెబుతాను'' ఆమె గొంతులో సప్తస్వరాలు పలికాయి.

''చెప్పండి'' అన్నాడు మన్మథరావు. క్షణక్షణానికి అతడి గొంతు తడారిపోతున్నది.

''నాకు పెళ్ళయినా మా వారు మీ అంత పదును మగా లేరు. మాతృత్వం పొందలేని జన్మ ఒక జన్మ కాదు. నాకు పిల్లలు కావాలి. పదునులేని మా వారితో పిల్లలు పుట్టరని తెలిసి మాతృత్వం కోసం మిమ్మల్ని ఎన్నుకున్నాను. మీరు నాకు సహాయం చేస్తే తల్లినవుతాను'' ఆమె సిగ్గుపడుతూ తల వంచుకుని మరీ చెప్పింది.

ఆమె మాటలకు మన్మథరావు శరీరం పులకరించే పలకరింపులకు తట్టుకోవడం కష్టమై, టెన్షన్ భరించలేక అది పబ్లిక్ ప్లేస్ అని మరచిపోయి ఆమెను అమాంతం కౌగిలించుకున్నాడు. ఆమె కోపంగా అతన్ని నెట్టివేసింది. ఆమె మొహం లోకి చూసిన మన్మథ రావు గిల్టీగా ఫీలయ్యాడు.

''నేను ముందే చెప్పాను వలచి వచ్చానుకదాని మలకన వేస్తే వూరుకోనని. ఇంత పబ్లిక్ ప్లేస్‌లో ఓ వేశ్య కూడా అంగీకరించదు. అలాంటిది...'' ఆమె కోపానికి తలవంచుకుని ''సారి'' అన్నాడు. అతనిలోని కోరిక మరోకసారి పాలపొంగు మీద నీళ్ళు చల్లినట్లు చల్లారిపోయింది.

''మీ ఇల్లు ఎక్కడ?'' ఆమె అడిగింది.

''దగ్గర్లోనే వుంది. కానీ, పగలు వీలుకాదు. అందరూ చూస్తారు.''

''అయితే రాత్రి వీలవుతుంది కదా!'' అడిగిందామె. మన్మథరావు ఎగిరి గంతేశాడు.

''మీ ఇల్లు చూపించండి. అన్నట్లు మీ ఇంట్లో ఇంకెవరైనా వుంటారా?'' మన్మథరావు ఆనందంగా తల అడ్డంగా ఊపాడు.

''మీతో నేను మూడు రాత్రులు గడు

పుతాను. నా లెక్క ప్రకారం ఏదో ఒక రాత్రి నా కడుపు పండితీరుతుంది. మీకు కావాలసిన విధంగా మీ కోరికలు తీర్చుతాను. నా వివరాలు మాత్రం అడగకూడదు. ఎవరికీ నాగురించి చెప్ప గూడదు. ఇందుకు మీరు అంగీకరించితే ఈ రాత్రి పది గంటల నుండి తెల్లవారుజాము నాలు గ్గంటల వరకూ మూడు రాత్రులు మీతో గడుపు తాను'' ఆమె చెప్పింది. మన్మధరావుకు ఇలాంటి ఛాన్స్ జన్మలో వస్తుందని వూహించ లేదు. ఆనందం గుండెనిండి గొంతువరకూ ఎగతన్నింది. గాలిలో తేలుతున్న అనుభూతి. ఆమెను తీసుకెళ్ళి ఇల్లు చూపిం చాడు. లోపల బెడ్‌రూం చూపించాడు. ఆమె అతని నీట్‌నెస్‌ని మెచ్చుకుంది. మన్మధ రావు పొంగిపోయాడు. రాత్రిపదిగంటలకొచ్చి తలుపుతడతానని చెప్పి ఓ స్వీట్ కిస్సిచ్చి మరీ వెళ్ళింది.

మన్మధరావు ఆ రోజుకు ఆఫీసుకు సెలవు పెట్టాడు. ఆ రోజేమిటి మరో మూడు రోజులు సెలవు పెట్టాలనుకున్నాడు.

ఆమె అతని ఇంటి నుండి వెళ్ళేటప్పుడు లైవ్ ఒంటిగంట అయింది. ఆమె వచ్చేది రాత్రి పదిగంటలకు. అమ్మో! ఇంకా తొమ్మిదిగంటలు గడవాలి. తొమ్మిది గంటలంటే అయిదు వందల నలభై నిముషాలు. అంటే ముప్పై రెండువేల నాలుగు వందల సెకన్లు. అంత సేపూ ఆ టెన్షన్ భరించాలంటే మరీ కష్టమే. క్షణక్షణానికి ఆమె అందం అతనిలో గిలిగింతలు రేపుతోంది. ఆమె వూహలతో వుక్కిరిబిక్కిరి అవుతూ ఆమె పరిచయం అయిన సంఘటన గుర్తుకొచ్చి మురిసి పోతున్నాడు. రాత్రికి జరగబోయే జాతర గుర్తుకొచ్చి అతని శరీరం పులకించిపోతుంది. సంతోషం తట్టుకోవటానికి చాల కష్టంగా

వుంది. అంతసేపు లైవ్ పాస్ ఎలా అవుతుందో అర్ధం కాక పుస్తకం తీశాడు. కానీ చదవబుద్ధి వేయలేదు. ఆకలి వేస్తున్నప్పటికీ తినలేక పోతున్నాడు. నిద్రపోవాలనిపించినా నిద్రరావడం లేదు. ఎవరితోనూ మాట్లాడాలని పించడం లేదు. ఒంటి మీద బట్టలు బరువుగా అనిపించి డ్రస్ మార్చు కున్నాడు. కూర్చోలేక పోతున్నాడు. నిలబడ లేకపోతున్నాడు. టెన్షన్ భరించడం కష్టం అవుతూ, ఇంట్లోనే పచార్లు చేస్తున్నాడు. ఆమె అందించే ఛాన్స్ అతని మనసుని తొలు స్తున్నది. ఓ గంట సేపు లైవ్‌పాస్ చేసేటప్పటికి ఒక యుగంలా అనిపించింది.

ఇంటి దగ్గర లైవ్‌పాస్ కష్టమని దగ్గరలో వున్నహాల్లో మళయాళ సినిమాకు వెళ్ళాడు. కానీ అందులోని మసాలాలు అతనికి నచ్చలేదు. మనసు సినిమా మీద నిలవలేదు. సగం సినిమా చూసి వచ్చేశాడు. టెన్షన్‌తో తలనొప్పి. విపరీతమైన తలనొప్పి. స్టౌ వెలిగించుకుని స్ట్రాంగ్ టీ తయారుచేసుకున్నాడు. రుచి అనిపించలేదు. తలనొప్పి తగ్గలేదు. టాబ్లెట్ వేసుకుని బెడ్‌మీద పడుకున్నాడు రిలాక్స్ కోసం. అతని కళ్ళు పదే పదే వాచ్ వంక పరుగెడుతున్నాయి. క్షణక్షణానికి చిలిపి కోరికలు తలెత్తుతున్నాయి. వేడి శరీరాన్ని దంచేస్తున్నది. కళ్ళు ఎరు పెక్కాయి. మన్మధ రావు ఎన్నోసార్లు ఎంతో మందితో సెటప్ చేశాడు కానీ ఇంత అందమైన అమ్మాయితో అందులోనూ కోరివచ్చి అమ్మా యితో సెటప్ అంటే ఎంతో ఆనందంగా ఉంది.

రాత్రిఏడు గంటలవ్వటానికి చాలకష్టమైంది మన్మధరావుకు. ఆ విరహవేదన ఎంత బాగుంది అని సరిపెట్టుకుని డ్రెస్ వేసుకుని హోటల్ కెళ్ళి భోజనం చేసి, దారిలో పళ్ళు, స్వీట్లు మల్లెపూలు తీసుకుని తొమ్మిది గంటలకు ఇంటికి చేరాడు. బెడ్ రూంని శోభనపు గదిలా తయారుచేసి వచ్చే ప్రేయసి కోసం ఎదురుచూస్తున్నాడు.

చీమ చిటుక్కుమన్నా ఆమె వస్తున్నదేమోనని ఆశ. ఆమె ఎవరో కానీ దివి నుండి భువికి దిగివచ్చిన దేవకన్యలా నన్నే మెచ్చి మూడు రాత్రులు ఛాన్స్ ఇచ్చిందంటే నేను ఎంత నచ్చివుండాలి. అనుకునేటప్పటికి మన్మధ రావు గుండె మరింత పొంగింది. నిజంగా నేను చాలా అదృష్టవంతుడును. ఈ విషయం ఫ్రెండ్స్‌కు తెలిస్తే మళ్ళీ మళ్ళీ ఏడ్పిచస్తారు. అతను అను కుంటుండగా మెల్లగా తలుపు తీసు కుని లోపల

కొచ్చి గడియపెట్టింది మన్మధరావును ఆమెను చూసి జన్మతరించింది.

తెల్లని చీరలో, జడలో మల్లెలు, మత్తెక్కిస్తోంది. కడిగిన ముత్యంలా ఆమె కదలి మన్మధ రావు ముందుకొచ్చి సిగ్గుపడుతూ నిలబడింది. ఖరీదైన అగరొత్తుల సుగంధం మత్తెక్కించే మల్లెలు, మెత్తని పరుపు ఆ వాతా వరణం ఇద్దరిలోనూ వేడి రగిల్చింది.

మన్మధరావు ఆగలేక ఆమెను తన బాహు వుల్లో బంధించాడు. ఆమె గువ్వలా అతని ఎదపై వాలిపోయింది మన్మధసామ్రాజ్యానికి రాణిని చేయమన్నట్లు.

అతడు ఆమె బట్టలు (ఎడిట్) ఆమె అతడి బట్టలు (ఎడిట్). ఇద్దరు (ఎడిట్) మారారు. అపుడు వారిని చూస్తుంటే (ఎడిట్). ఒకరు (ఎడిట్) ఒకరు (ఎడిట్) చేరారు. మల్లెపూలు చల్లిన మంచం ఇద్దరిని ఆహ్వానించింది. ఇద్దరు కలసి (ఎడిట్). మూడు రాత్రులు మూడు నిముషాల్లో గడిపారు.

చాటుగా జరిగిన రహస్య సృష్టి కార్యానికి మన్మధరావు ఆమెకు మాతృత్వాన్ని అందించాను అనుకున్నాడు. అలాంటి కార్యానికి మన్మధరావు జీవితాంతం కుమిలిపోయేలా చేశాను అనుకుంది ఆమె.

★ ★ ★

మూడురాత్రులు గడిపిన తీయ్యటి గుర్తులు నెమరు వేసుకుంటూ ఓ నెలరోజులు సంతోషంగా గడిపాడు మన్మధరావు. ఆ అనుభవం మరువలేని గుర్తులుగా మిగిలి పోయాయి. అలాంటి ఆడది తారసపడితే జన్మ ధన్యమవుతుంది. అలాంటి ఆమెను పెళ్ళిచేసుకుని హాయిగా జీవితాన్ని గడపవచ్చు

## అమితాబ్ మానవత్వం!



ఇటీవల అమితాబ్ బచ్చన్ 'ఇన్సాని యత్' చిత్రంలో నటించడానికి (అతిథిపాత్ర) సెట్స్‌పైకి వచ్చాడు. షూట్ పూర్తయ్యాక తన కారులోంచి కొన్ని కవర్లు తీసి అక్కడున్న పేద వాళ్ళకి పంచాడట! ఫోటోగ్రాఫర్లు ఫోటోలు తీయబోతే నిరాకరించాడట! అసలు ఆ కవర్లల్లో ఏముందని అడిగితే, ఇటీవల తన పుట్టిన రోజు సందర్భంగా తనకొచ్చిన బహుమతులు (డబ్బులు) వున్నాయని చెప్పాడట! ఇన్సాని యత్ (అర్థం మానవత్వం) చిత్రంలో నటిస్తూ తన ఇన్సానియత్‌ను నిరూపించుకున్నాడని అం దరు అనుకుంటున్నారు.

అనుకుంటుండగా, అతని ఆశమేడను కూలి గొడుతూ ఓ లెటరు అందింది.

మన్మథరావు! నీవు నిజంగానే సార్థక నామ ధేయుడవే!

మూడురాత్రులు నాతో అమరసుఖాలు అనుభవించావు గుర్తుందా? ఆమెనే నేను. మూడు రాత్రులు నాతో గడిపిన నీవు మళ్ళీ మళ్ళీ జీవితాంతం కుమిలికుమిలి ఎందుకు పనికిరాక జీవ చ్ఛవంలా బ్రతుకుతావు. ఎందుకో తెలుసా! నీకు సారిక గుర్తుందా? ఎందుకు గుర్తుండదు? గుర్తుండే వుంటుంది. ఎందుకంటే అందమైన దానివని, వెంటపడి ప్రేమ అనే ముసుగు తొడిగి, ప్రేమ మైకంలో ఆమెకు తెలియకుండానే యవ్వనాన్ని జుర్రుకుని, ఆమె బ్రతుకుని నాశనం చేశావు. ఫలితంగా ఆమె గర్భవతి అయింది. నీవు దగ్గరకు రానీయక పోగా, కడుపులో పెరుగుతున్న బిడ్డకు తండ్రి ఎవరని ప్రశ్నించావు. ఆమె గుండె పగిలేలా ఏడ్చినా, ఆ కన్నీటికి నీవు కరగలేదు. కసాయి వాడిలా ప్రవర్తించి ఆమె హృదయాన్ని తూట్లు చేశావు. కన్నవాళ్ళు తమ పరువు పోతుందని ఆమెను ఇంట్లోనుండి తరిమేశారు.

సారిక నా ప్రాణస్నేహితురాలు. ఆమె నన్ను చేరింది. ఆమెను ఆదరించి చేర దీశాను. నా సాంగత్యంలో సేదతీర్చు కుంటుండగా నెలలు నిండిన ఆమెను హాస్పిటల్‌లో చేర్చాను. కానీ, ఆమెకు కాన్పు కాక తల్లీ బిడ్డ చనిపోయారు. ఒకసారి సారిక నీ గురించి అంతా వివరించింది. ఆమె ఆత్మకు శాంతి చేకూర్చా లని నేను నిన్ను చేరాను.

అప్పటికి నేను ఏం చేస్తున్నానో నీకు తెలుసా! వ్యభిచారం. నేనొక వేశ్యను. సంఘంలో పరువు ప్రతిష్టలు లేని క్లాస్ గల వేశ్యను. సంఘం నన్ను వెలివేయగా ఒంటరిగా సమాజం కుళ్ళును నాలో దాచుకుని బ్రతుకు వెళ్ళదీస్తున్న వేశ్యను. నన్ను చూసి ప్రతి ఆడది అసహ్యించుకుంటుంది. కానీ, రాత్రికి దాని మొగుడు నా పక్కలో దూరి సుఖాలు అందుకున్నాడు. ఇదీ నా బ్రతుకు. వ్యభిచారం నా వృత్తి కాదు. వేశ్య నా పేరు కాదు. ఈ సమాజం నాకా ముద్ర వేసి పిలవాటానికి కారణం ఓ మగాడి అహంకారం.

నేనూ అందరిలానే ప్రేమ అనే మోసపూరిత వలలో చిక్కుకుని, నా పరువాలను ప్రేమించిన వాడికి అందించి ఘోరంగా మోసపోయి ప్రేమ కైపు దిగకముందే వ్యభిచార గృహానికి అమ్మబడ్డాను. అందుకే సారిక చావుతో స్పందించాను. అందుకే సారిక కోరిక తీర్చటానికి నిన్ను చేరి నీకు ఎవ్వరూ అందివ్వని చివరకు సారిక కూడా అందివ్వనంతటి సుఖాన్ని అందించాను. నీకు తృప్తి కలిగిందో లేదో నాకు తెలియదు కానీ, సారిక ఆత్మ పై నుండి తృప్తి పడుతుంది. నేను ఎంతో ఆనందిస్తున్నాను. ఈ తృప్తికి, ఆనందానికి కారణం ఏమిటో తెలుసా! నాకు భయంకరమైన ఎయిడ్స్ ఉంది. అది ఈ పాటికి నీలో నర[illegible] ప్రాకి వుంటుంది. ఇప్పుడు నీ యవ్వనం ఏమైపోతుందో ఒక్కసారి ఆలోచించుకో. ఓ ఆడదాన్ని మోసం చేసి ఆమెను దిక్కులేని చావు చేసి చివరకు ఆమె చావుకు కారణమైన నీకు ఎవరూ విధించని శిక్ష నేను విధించినందుకు చాల సంతోషంగా ఉంది.

నాతో గడిపిన ఆ మూడు రాత్రులు జీవితాంతం నెమరువేసుకుంటూ శేష జీవితాన్ని గడుపు. అలా కాకపోతే గుండెలు పగిలేలా బండలు కరిగేలా రోధిస్తూ కుళ్ళికుళ్ళి చావు. ●


# అపూర్వ శక్తిగల ఉంగరం

మీరు ఇప్పుడు నిరాశ చెందకండి. శుభ ముహూర్తంలో గ్రహానుసారం తయారు చేయబడిన ఈ తాంత్రిక ఉంగరం ధరించడం వలన కోరుకున్న స్త్రీ లేదా పురుషుని వశం చేసుకునే వీలుంది. కఠిన హృదయులు కూడా మీ వశంలోకి వచ్చి, మీ అడుగుజాడలలో నడుచుకుంటూ మీ ఆజ్ఞను శిరసావహిస్తారు. ఇష్టపడిన వారితో వివాహం జరుగుతుంది. ఉద్యోగం దొరుకుతుంది. ప్రేతాత్మలతో మాట్లాడ వచ్చు. కోర్టులో గెలిచే అవకాశం వుంది. పరీక్షలలో ఉత్తీర్ణులవ్వచ్చును. వ్యాపారంలో లాభం వస్తుంది. దుష్ట గ్రహాలు శాంతిస్తాయి. జీవితం సుఖశాంతులతో నడుస్తుంది.

ఈ తాంత్రిక ఉంగరం యొక్క వెల రూ. 51/— 24 గంటలలో వెంటనే ప్రభావం చూపిస్తుంది. మీ పేరు ప్రకారం అష్టధాతువులతో తయారు చేయబడుతుంది. వెండివారి ప్రత్యేక సికిందర్ ఉంగరం వెల 151/— తపాలా ఖర్చులు అదనంగా చెల్లించవలసి ఉంటుంది. ఈ ఉంగరాల ప్రభావం ఎప్పుడూ తప్పుగా పని చేయదు. వీటి ప్రభావం సరిగా కనుక లేకుంటే మీరు చెల్లించిన మూల్యానికి రెట్టింపు వాపసు చేయబడుతుంది. ఇది వాస్తవం కాదని నిరూపించగలిగినట్లయితే అట్టివారికి రూ. 1000/— నగదు రూపములో ఇవ్వబడుతుంది. ఒకసారి వాడి చూడండి. మీకే తెలుస్తుంది.

వి.పి.పి. ద్వారా తెప్పించుకునే చిరునామా:

**KABIR ASHRAM (M/92)**
**P.O. Maira Barith (GAYA)**


## ముందుగా చేస్తాను

"నీకేం వచ్చిందే మాయరోగం. నేను బతికుండగానే బొట్టు, గాజులు తీసేసి, తెల్ల చీరకట్టావు" మంచం మీద ఖళ్ళు ఖళ్ళున దగ్గుతున్న భర్త అడిగాడు భార్యని.

"ఏ పనైనా ముందు చేయటం మా పుట్టింటి వాళ్ళ అలవాటు" అమాయకంగా జవాబిచ్చింది భార్య.

— డి.వి.యల్. నరేంద్ర.
విద్యానగర్.

## త్వరగా

"ఈ బస్సు ఎక్కడ కెళ్తుంది అని పల్లెటూరు రామయ్య పిచ్చి రంగయ్యను అడిగాడు.

అతను: బస్సు బయలుదేరుమన్నది త్వరగా ఎక్కవయ్యా కూర్చున్నాక నెమ్మదిగా తెల్సుకో వచ్చు.

—తిప్పర్తి విద్యాసాగర్ చారి, నక్కలపేట